# ఇప్పుడు మీరు దేవుని పిల్లలు!



సహో. మోహన్ సి లాజరస్

# ఇప్పుడు మీరు దేవుని పిల్లలు!

యేసుక్రీస్తును  మీ హృదయంలో స్వీకరించిన మీరైతే ధన్యులే మరి, యేసు మిమ్ముల్ని ప్రేమించుచున్నాడు. కనుకనే మిమ్మును ఈ కూటమునకు తెచ్చి ఇచ్చట మిమ్మును కలిసికొన్నాడు.

**"మీరు నన్ను ఏర్పరచుకొనలేదు; మీరు నా పేరట తండ్రిని ఏమి అడుగుదురో అది ఆయన మీకనుగ్రహించునట్లు మీరు వెళ్లి ఫలించుటకును, మీ ఫలము నిలిచియుండుటకును నేను మిమ్మును ఏర్పరచుకొని నియమించితిని." (యోహాను 15:16).**

నేడు యేసు మిమ్ముల్ని తన యొక్క పిల్లలుగా చేర్చుకొన్నాడు.


దేవుని సేవకులు మాట్లాడుచున్నప్పుడు యేసుక్రీస్తు ఆ సేవకుని ద్వారాగా మీతో మాట్లాడాడు.

కనుక మీరు పాపమునొదలి యేసుక్రీస్తును స్వీకరించుట కొరకు ముందుకొచ్చారు.

దేవుని స్వరమునాలకించి యేసును స్వీకరించుట కొరకు మీరు తీసుకొన్న ఈ నిర్ణయమే  మీ జీవితంలో మరువలేని సంభవమనే చెప్పవలెను..!

యేసును స్వీకరించుట కొరకు మీరు ముందుకొచ్చినప్పుడు, మీలో ఏర్పడిన విషయమును  మీరు గ్రహించుకొంటేనే  దేవుని యొక్క ఆశీర్వాదములను మీరు పొందుకోగల్గుతారు, కనుక ప్రార్థనపూర్వకముగా ఎంతో గమనికతో ఈ పుస్తకమును చదువమని కోర్తున్నాను.

# మీ పాపములు క్షమింపబడ్డాయి!



మీ పాపముల్నొదలి యేసుక్రీస్తును స్వీకరించినందు వలన ఇప్పటిదాకా మీరు చేసిన పాపములన్నియు మీకు క్షమింపబడినట్లే. మీ యొక్క జన్మపాపములు మీరు బాల్యములోనుండి తెలిసో తెలియకనో చేసిన పాపములేమైనా సరే, ప్రతి పాపమును ప్రభువు మీకు క్షమించినట్లే.

**"మీ పాపములన్నిటను యేసుక్రీస్తు సిలువలో భరించి వాటిని తీర్చివేశాడు కనుక ఆయన ద్వారాగా మీ యొక్క ప్రతిపాపము క్షమింపబడనట్లే." (1 పేతురు 2:24)** ఈ విషయం మీరు నమ్మగల్గాలి,

**"అతిక్రమములను దాచిపెట్టువాడు వర్ధిల్లడు వాటిని ఒప్పుకొని విడిచిపెట్టువాడు కనికరము పొందును." (సామెతలు 28:13)**

అయితే ఆయన వెలుగులోనున్న ప్రకారము మనమును వెలుగులో నడిచినయెడల. మనము అన్యోన్య సహవాసము గలవారమై యుందుము; అప్పుడు ఆయన కుమారుడైన యేసు రక్తము ప్రతి పాపమునుండి మనలను పవిత్రులనుగా చేయును. **(1 యోహాను 1:7)**

ఈ వాక్యముల ప్రకారముగా మీయొక్క పాపములొప్పుకొని పాపక్షమాపణ కొరకు ప్రార్థన చేసితిరి కనుక ప్రభువు తప్పకుండా మీకు క్షమననుగ్రహించియున్నాడు, యేసుక్రీస్తు యొక్క రక్తము సకల పాపములనుండి మిమ్ములను తప్పించి క్షమించును.

మీ హృదయమిప్పుడు శుద్ధీకరింపబడుచున్నది, ఇకపైన మీ పాతపాపములకు మీకు ఇప్పట్నుండి ఏ సంబంధం లేదు, ఆ పాపములెంతో పెద్దవి ఎంతో కఠినమైనవైయున్నప్పటికి ఆ పాపములన్నియు ప్రభువు క్షమించాడు, మరచిపోయాడు కూడా,

**"పడమటికి తూర్పు ఎంత దూరమో ఆయన మన అతిక్రమములను మనకు అంత దూరపరచి యున్నాడు." (కీర్తన 103:12)**

ఈ వాక్యమును మీరు నమ్మండి, ఆయనను స్తుతించండి. "ప్రభువా, నా పాపములన్నియు క్షమించినందుకు నీకు వందనములు, యేసుక్రీస్తు రక్తం నన్ను పూర్తిగా శుద్ధీకరించినందుకు నీకు స్తోత్రములు, తూర్పుకు పడమరకు ఎంత దూరమో అంత దూరముగా నా యొక్క పాపములను దూరపరచినందుకు నీకు వందనములు చెల్లించుకొనుచున్నాను," అని చెప్పండి, దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెప్పండి.

ఇకపైనుండి పాత పాపములను గూర్చి దేవునియొద్ద చెప్పి పాపక్షమాపణ కోరవలసినవసరం లేనే లేదు.

ఒకరోజున ఒక చిన్నారి మేజా దగ్గర ఆడుకొనుచున్న సమయంలో తనకు తెలియకుండానే అచ్చటుండే ఒక గాజుపాత్రను పగులగొట్టింది, ఇంట్లో ఎవ్వరు ఆ విషయాన్ని చూడలేదు, ఎవ్వరికి తెలియదు కనుక ఈ స్థలమునొదలి వెళ్ళి పోదాం అనుకొంది. 'అయ్యో మరి అమ్మకు తెలిసిందంటే కోప్పడునే, బాధపడునే ఈ విషయాన్ని నేనే అంగీకరిస్తాను' అనుకొనింది, పగిలిపోయిన పాత్ర యొక్క గాజు ముక్కలన్నియు ఏరుకొని తన తల్లి దగ్గరకొచ్చింది.

"అమ్మా అనుకోకుండా ఇది పగిలిపోయింది , దయతో నన్ను క్షమించు.." అని ఏడ్చి ఒప్పుకొనింది, చిన్నారి తన యొక్క మనస్సు మార్చుకొని తన యొద్దకు వచ్చినందువలన తల్లి కోపగించుకోలేదు, ఎంతో సంతోషించింది, పగిలిన గాజుముక్కలని ఏరి చేతికిచ్చింది.

"నా కుమార్తె నేను నిన్ను క్షమించాను. మరెప్పుడు ఇలాగున తప్పు జరుగకుండా జాగ్రత్తగా చూచుకో.." అని ప్రేమగా చెప్పింది. అమ్మ

క్షమను ఎంతో సంతోషంగా పొందుకొన్న ఆ చిన్నారి, మరెంతో సంతోషంతో ఆడుకోవడానికి వెళ్ళిపోయింది.

రెండ్రోజులయ్యాకా చిన్నారి ఆటలాడుకొనుచున్న సమయంలో, రెండ్రోజులకు ముందుగా ఆమె చేతిల్లో పగిలిన గాజు పాత్ర యొక్క ముక్కల్ని అచ్చటున్న కుప్పతొట్టిలో పడియుండడం చూచింది.

మరల ఆ చిన్నారి ఆ గాజుపాత్రలనన్నింటిని ఏరుకొని మరలవచ్చి "అమ్మా రెండ్రోజుల క్రిందట నేను పగులగొట్టిన గాజు పాత్రయొక్క ముక్కలిదిగో, నన్ను క్షమించమ్మా" అని మరిమరి అడిగిందటే అప్పుడాతల్లి ఏమని చెప్తుందటారు..! ఆ తల్లి యొక్క ప్రతిస్పందన ఎలాగుండునంటారు..?

మీరే ఆలోచించండి, "ఆరోజే నేను క్షమించాను, చెత్తకుప్పలో పడేసిన గాజుముక్కల్ని మరల ఎందుకు ఏరుకొని తెస్తున్నావు,?" అని ఆ తల్లి బాధపడియుండును కదా.! తల్లి కంటే ఎక్కువగా మనల్ని ప్రేమించే మన ప్రభువైన యేసు మరెక్కువగానే వేదనపడును కదా..!


ఆయన మన పాపములు శాపములన్నియు ఆయన క్షమించి మరచిపోయాడు, విస్మరించాడు కూడా..! ఏనాడు మరల వాటిని తలచుకోడు, వాటిని సముద్రంలో అట్టడుగన పడవేస్తాడు. **(మీకా 7:19)**

మరల ఆ పాపములెత్తి చెప్పి ప్రార్థన చేయకండి, మీ పాపములు క్షమింపబడినందుకు ఆయనను స్తుతించండి.

యేసుక్రీస్తు మిలోకి వచ్చియున్నాడు, మీ యొక్క పాపములు క్షమింపబడుట మాత్రమే కాకుండా యేసుక్రీస్తు స్వయముగా మీ హృదయంలోకి ప్రవేశించుటెంత సంతోషమైన విషయమో కదా..! భూమ్యాకాశములను సృష్టించిన గొప్పదేవుడు ఇప్పుడు మనలోకి వచ్చియున్నాడు, ఈ విషయము మీరు నమ్మాలి.

**"ఇదిగో నేను తలుపునొద్ద నిలుచుండి తట్టుచున్నాను. ఎవడైనను నా స్వరము విని తలుపుతీసిన యెడల, నేను అతనియొద్దకు వచ్చి అతనితో నేనును, నాతోకూడ అతడును భోజనము చేయుదుము." (ప్రకటన 3:20)** అని చెప్పిన యేసు నేడు మీ హృదయంలోకి ప్రవేశించాడు.

దేవుని సేవకుడు ప్రసంగం చేయుచున్న సమయంలోనే యేసుక్రీస్తు మీ హృదయతలుపులను తట్టియున్నాడు, మీరు ఆ శబ్దమును విని "ప్రభువా నా యొక్క హృదయంలోకి రమ్ము " అని మీరు ప్రార్థన చేయగానే ఆయన కొరకు మీ హృదయవాకిలి తెరచినట్లే.




యేసుక్రీస్తు వెంటనే మీ యొక్క ఆహ్వానమును వినగానే మీ హృదయంలోకి వచ్చి చేరుకొంటాడు, ఈ అనుభవమును మీరు గుర్తెరుగుచు సంతోషంగా యేసుక్రీస్తును స్తుతించండి, "యేసయ్యా నా హృదయంలోకి ప్రవేశించినందుకు నీకు స్తోత్రములు చెల్లించుకొనుచున్నాను, నాతో నీవు నివశించుచున్నందుకు నీకు స్తోత్రములు.." అని ఆయనకు కృతజ్ఞతలు తెలుపుకోండి.

## మీరు దేవుని పిల్లలు!

ఇప్పుడు మీరు దేవుని పిల్లలయ్యారనే మాట మీకెంతో సంతోషం కలుగచేయును కదా.

**"తన్ను ఎందరంగీకరించిరో వారికందరికి, అనగా తన నామమునందు విశ్వాసముంచినవారికి, దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను." (యోహాను 1:12)** అనే వచనము

ప్రకారముగా యేసును స్వీకరించి ఆయనను విశ్వసించుచున్నందు వలన ఆయనకు స్వంతపిల్లలైపోయారు, ఈ విషయమును నమ్మండి, ఆయనను స్తుతించండి.

దేవుని పిల్లలగుట ఎంత గొప్ప ధన్యత..! మొదట మీరు అపవాది యొక్క పిల్లలైయున్నారు, ఇప్పుడైతే మీరు దేవునిపిల్లలైపోయారు, భూమ్యాకాశములను సృష్టించిన గొప్పదేవునిని "అబ్బా , తండ్రీ .." అని పిలిచే గొప్ప ధన్యతను మీరు పొందుకొనియున్నారు.

ప్రభువా నన్ను నీబిడ్డగా స్వీకరించినందుకు నీకు స్తోత్రములు అని చెప్పి ఆయనను స్తుతించండి.

## నమ్మండి!

మారుమనస్సు పాపక్షమాపణ పొందుట, మరల రక్షణానుభవమును పొందుకొనుట, దేవుని బిడ్డగా మారిపోవుట, యేసును స్వీకరించుట, ...ఇవన్నియు ఒక్కటే అనుభవమని చెప్పవచ్చును కూడా, ఈ అనుభవమునే మీరు పొందుకొన్నారని చెప్పగలను.

మీ యొక్క విశ్వాసము ద్వారాగానే ఈ అనుభవమును మీరు ధృఢపరచుకొనవలెను.

"వారితో కలిసి మనమందరమును శరీరముయొక్కయు మనస్సు యొక్కయు కోరికలను నెరవేర్చుకొనుచు, మన శరీరాశలను అనుసరించి మునుపు ప్రవర్తించుచు, కడమ వారివలెనే స్వభావసిద్ధముగా దైవోగ్రతకు పాత్రులమై యుంటిమి. అయినను దేవుడు కరుణాసంపన్నుడై యుండి, మనము మన అపరాధములచేత చచ్చినవారమై యుండినప్పుడు సయితము మనయెడల చూపిన తన మహా ప్రేమచేత మనలను క్రీస్తుతోకూడ బ్రదికించెను. కృపచేత మీరు రక్షింపబడియున్నారు... మీరు విశ్వాసముద్వారా కృపచేతనే రక్షింపబడియున్నారు; ఇది మీవలన కలిగినది కాదు, దేవుని వరమే. **(ఎఫెసీ 2:3,4,5,8)**

మీ యొక్క పాపములన్నియు క్షమింపబడియున్నవని నమ్మవలెను, యేసు ఇప్పుడు మీ హృదయంలో వున్నాడనే విషయమును నమ్మవలెను.

ఇప్పుడు మీరు దేవుని బిడ్డనే విషయమును నమ్మవలెను, మీరు విశ్వాసముతో దేవుని స్తుతించుచున్నప్పుడు, రక్షణ, సంతోషం మీ యొక్క హృదయంను నింపివేయుటను మీరే గ్రహించుకోగల్గుతారు.

ఇకపైన మిమ్ముల్నెవరైనా " రక్షణ పొందారా.." అనడిగితే, "ఔను నేను రక్షణ పొందాను , యేసుక్రీస్తు నా పాపములన్నియు క్షమించెను," అని ధైర్యముగా చెప్పండి, మీ రక్షణానుభవమును గూర్చి ఏ సందేహమవసరం లేదు.

ఒక ఎచ్చటైనా ప్రార్థన కూటములు నిర్వహింపబడుచునప్పుడు రక్షణ పొందనివారెవ్వరో చెయ్యి పైకెత్తమని చెప్పినప్పుడు మీ చేతులు పైకెత్తకూడదు, యేసును స్వీకరించనివారెవరో ముందుకు రండని పిలిచినప్పుడు మీరు ముందుకు పోకూడదు.

మీరిప్పటికే యేసును స్వీకరించియున్నారు, మీ పాపములన్నియు క్షమింపబడ్డాయి, ఇప్పుడు యేసుక్రీస్తు మీతోనే వున్నాడు.

కనుక ప్రతికూటములో ముందుకు పోనవసరం లేదు, ప్రార్థన కూటములో రక్షణ పొందని ఇతరుల కొరకు మీరు ప్రార్థన చేయవలెను.

రక్షణానుభవం అదొక్కసారే, ప్రతి కూటములోను రక్షణ పొందనవసరం లేదు, ఎలాగైతే ఈ లోకంలో ఒక్కసారి మాత్రమే జన్మించుచున్నామో రక్షణ కూడా అలాగునే ఒక్కసారి పుట్టడమే అన్నట్టు.

ఐతే మనం పొందుకొన్న రక్షణను కాచుకొనునట్లుగా క్రియ చేయవలసియున్నది.

# ఐతే ఇకపైన ఏమి చేయవలెను..?



**ఇకపైన పాపము చెయ్యొద్దు!**

పాపంలో పట్టబడిన స్త్రీయొకతె యేసుక్రీస్తు యొద్దకు తేబడింది, ఆమె తన యొక్క పాపమును బట్టి క్షమాపణ పొందుకొనింది.

యేసుక్రీస్తు ఆమె యొక్క పాపములన్నియు క్షమించాడు, **"అందుకు యేసు నేనును నీకు శిక్ష విధింపను; నీవు వెళ్లి ఇక పాపము చేయకుమని ఆమెతో చెప్పెను." (యోహాను 6:11)** అని చెప్పాడు, యేసు మీ పాపములన్నిటను క్షమించియున్నందు వలన మరల పాపంలో పడిపోకుండా పాపం చేయకుండా జాగ్రత్తగా వుండేటట్లుగా చూచుకొనవలెను.

పాపసంబంధాలను తెంచివేసుకొండి, మీ స్నేహితులే మీకిలాగున పాపం చేయుటకు ప్రేరేపణ కలుగచేసినట్లైతే, ఆ స్నేహితులను విడిచిపెట్టుట మంచిది.

యేసుక్రీస్తు మీకు మంచి స్నేహితుడిగా వుండును, మీరు పొందుకొన్న ఈ వెలలేని రక్షణానుభవమును కాపాడుకొనుటలో జాగ్రత్త వహించుము. ఒక పేదయువకుడు ఒక ధనవంతుడైన యువకునితో స్నేహం చేస్తుండేవాడు, ఒకరోజు ధనవంతుడైనవాడు పేదవాడిని

పిలుచుకొని పేకాట ఆడుట కొరకు పిలుచుకు పోయాడు. అకస్మాత్తుగా పోలీసొచ్చి అందరిని అరెస్ట్ చేసుకొనిపోయి న్యాయస్థానంలో నిల్చోబెట్టారు, వెయ్యి రూపాయల జరిమానవేసి ఇద్దరికి తీర్పు చెప్పబడింది, ధనవంతుడి కుటుంబంలోనుండి తండ్రి వచ్చి వెయ్యి రూపాయల జరిమాన తేలికగానే కట్టి తన కుమారుడ్ని విడుదల చేసుకొని వెళ్ళిపోయాడు.



పేదవాడైతే డబ్బు చెల్లించలేకపోయాడు, చెరసాలలో వేయబడ్డాడు, అతడి తల్లొక పేదవిధవరాలు, ఇంట్లో పనులు చేసుకొనుచు తన కుమారుడ్ని చదివించుకొనుచు వచ్చింది, వెయ్యి రూపాయలంటే ఆమెకది చాలా ఎక్కువే మరి, ఇప్పుడు డబ్బులెక్కువగా కావాలంటే రాళ్ళు పగులగొట్టే కష్టమైన పని చేయుట కొరకు పోవాలి.

రాత్రింబగళ్ళు కష్టపడింది, వెయ్యి రూపాయలు చేర్చిపెట్టి తన కుమారుడ్ని విడుదల చేయుట కొరకొచ్చింది, విడుదల పొందుకొన్న తనయుడు తల్లి యొక్క చేతులను చూశాడు, మృదువైన చేతులిప్పుడు గాయముల్తో నిండివున్నాయి, కాళ్ళు చూశాడు, కాళ్ళలో కూడా గాయాలయ్యాయి, వళ్ళంతా అలసిసొలసిపోయి బలహీనముగా కనబడ్తుందా తల్లి, "..ఎందుకు ఈ గాయములయ్యాయని..", అడిగాడు.

"కుమారుడా, నీ కొరకే ఈ గాయములయ్యాయి, నిన్నెలాగైనా విడిపించాలనే ఆశతో రాత్రింబగళ్ళు కష్టపడి పని చేశాను, అప్పుడేర్పడిన గాయములే ఇవి,.." అని చెప్పినప్పుడు ఆతల్లి ముఖంలో ధరహాసమే కనబడింది, ఆతల్లి యొక్క చేతుల్నిప్పుడు పట్టుకొని "అమ్మా ఇంకెప్పుడు నేను తప్పు చేయను.." అని ఏడ్చి మాటిచ్చాడు.

కొన్నిరోజులయ్యాక మరల ధనవంతుడైన స్నేహితుడ్ని చూచుటకొరకొచ్చాడు, "మరల పేకాటకు పోదాం రా.." అని ప్రోద్బలం చేశాడు, "పోలీసులు పట్టుకొంటారని భయపడ్తున్నావా, ఫర్వాలేదులే రా, డబ్బులు కట్టి బయటకొద్దాం.. రా.." అని మరిమరి పిలచాడు, ఇతడైతే ఖచ్చితంగానే చెప్పాడు. "నీకైతే తేలిగ్గానే విడుదల కల్గింది, కాని నాకైతే నా తల్లి గాయములొందవలసివచ్చియున్నది, ఆమె నా కొరకు రక్తం

చిందించవలసి వచ్చింది, మరల నా తల్లిని నేను గాయపరచదలుచుకోలేదు, నేనామెను కష్టపరచను" అని చెప్పి, ఇతడు ముందుకు సాగిపోయాడు.

మీరు పొందుకొన్న రక్షణానుభవం తేలిగ్గా వచ్చినది కాదు యేసుక్రీస్తు సిలువలో చేతులకు, కాళ్ళకు చీలలు కొట్టబడి, తన యొక్క పరిశుద్ధమైన రక్తమునంతా చిందించినందువలన ఏర్పడినదే.

ఆయన యొక్క రక్తము ద్వారాగా కల్గిన ఈ విలువైన రక్షణ భాగ్యమును మీరు కాపాడుకోండి, ఆయన యొక్క ప్రేమను మరచిపోవద్దు, మరలమరల పాపములుచేసి ఆయనకు వేదన కలుగచేయొద్దు.

**"విగ్రహ సంబంధమైన అపవిత్రతను, జారత్వమును, గొంతుపిసికి చంపినదానిని, రక్తమును, విసర్జించుటకు వారికి పత్రిక వ్రాసి పంపవలెనని నా అభిప్రాయము." (అపొ. కార్యము 15:20)** లో చెప్పబడినట్లుగా విగ్రహములకు పూజ చేసినవి, అపరిశుద్ధమైనవాటిలో పాల్గొనవద్దు.

విగ్రహములకు పూజచేసినవాటిని భుజించకుండా జాగ్రత్తపడండి, ఇకపైన విగ్రహములకు మీకు సంబంధం లేదు, మీరు స్వీకరించి యేసుక్రీస్తు చూడలేని మాట్లాడలేని విగ్రహం కాదు, మీ హృదయంలో నివాసం చేసే జీవము కల్గిన దేవుడైయున్నాడు.

మీ దేహమే ఆ ప్రభువు నివాసము చేసే దేవాలయమైయున్నది, కనుకనే వ్యభిచారమునకు దూరంకండి, ఏ విగ్రహంయొక్క భోజనములు మరియు ఏ జంతువుల యొక్క రక్తమును మీరు తినకూడదు.

**"అయినను మాంసమును దాని రక్తముతో మీరు తినకూడదు; రక్తమే దాని ప్రాణము." (ఆది 9:4)** అని ప్రభువు చెప్పుచున్నాడు, రక్తంలోనే జీవముండును, ఒక జంతువు గాయపరచి చచ్చినప్పుడు ఆ ప్రకారముగా చచ్చిన జంతువు యొక్క రక్తమును కాని, దేహమును కాని భుజించకూడదు.

# యేసుక్రీస్తునుకు
## పూజించండి!



యేసుక్రీస్తే మిమ్మును రక్షించిన దేవుడైయున్నాడు. ఆయనొక్కడినే పూజించవలెను, ఆయనొక్కడే స్తోత్రార్హుడు, యేసుక్రీస్తుపై కాకుండా మరెవ్వరిపైన మీ విశ్వాసముండకూడదు, ఆయనొక్కడే నిజమైన దేవుడు, ఆయనొక్కడే మన కొరకు సిలువలో మరణించాడు, మూడవరోజున పునరుత్థానుడై లేచాడు.

ఒక సేవకుని ద్వారాగా మీరు రక్షణానుభవంలోకి నడిపింపబడియుండియుండవచ్చునేమో..! ఆ సేవకుడ్ని కాదు మీయొక్క రక్షణాధారమైన యేసునే మీరు మహిమపరచవలెను.

**“నేను తప్ప వేరొక దేవుడు నీకు ఉండకూడదు. పైన ఆకాశమందేగాని క్రింది భూమియందేగాని భూమిక్రింద నీళ్లయందేగాని యుండు దేని రూపమునయినను విగ్రహమునయినను నీవు చేసికొనకూడదు; వాటికి సాగిలపడకూడదు వాటిని పూజింపకూడదు. ఏలయనగా నీ దేవుడనైన యెహోవానగు నేను రోషముగల దేవుడను; నన్ను ద్వేషించువారి విషయములో మూడు నాలుగు తరముల వరకు, తండ్రుల దోషమును కుమారులమీదికి రప్పించుచు.” (నిర్గ 20:3,4,5)** అని ప్రభువే సెలవిచ్చుచున్నాడు.

# బైబిలెక్కువగా చదవండి, ప్రార్థన చేయండి!



ఇప్పుడు మీరు దేవునిపిల్లలే. మీ యొక్క తండ్రియైన దేవునితో మీరు ప్రతిరోజు మాట్లాడవలెను, ఆయన మాట్లాడేది మీరు వినుచుండవలెను, ప్రార్థన ద్వారాగా మీరాయనతో మాట్లాడవచ్చును, బైబిల్ చదవడం ద్వారాగా ఆయన మీతో మాట్లాడుటను మీరు చక్కగా వినవచ్చును.

ప్రతిరోజు కనీసం ఒక్కగంటసేపైనా బైబిల్ చదవాలి, ప్రార్థన చేయడం తప్పకుండా చేయవలెను. ఉదయమున లేవగానే మొదటిగా ప్రభువతో మాట్లాడండి, దేవుని సన్నిధిలో కనీసం ఒక్కగంటసేపైనా మీరుండవలసినదే, మీకు ఉదయమున వీలుపడకపోతే ఉదయమున ఒక అరగంట సాయంత్రమున ఒక అరగంట దేవునితో సమయమును వెచ్చించండి.

మొదటిగా దేవునివాక్యమును చదివి ధ్యానం చేయండి, మీకంటూ స్వంతగా ఒక బైబిల్ లేదంటే స్వంతంగా ఒకటి కొనుక్కోండి, మొదటిగా క్రొత్త నిబంధన చదివి దానిని ధ్యానించండి, బైబిల్ దేవుని యొక్క మాటలనియే చెప్పవలెను, ప్రార్థన పూర్వకముగా బైబిల్ చదవండి, మీకు వీలైతే మోకరించి బైబిల్ని చదవండి, అప్పుడు ప్రభువు మీతో మాట్లాడుటను మీరే చూచెదరు.

బైబిల్ వాక్యమును చదివిన తర్వాత ప్రార్థన చేయండి, ప్రభువు మిమ్మును రక్షించినందుకు మిమ్ముల్నాయన పిల్లలుగా స్వీకరించినందుకొరకు ఆయనను స్తుతించండి, ఈ రోజంతా నేను పాపం చేయకుండా వుండుట కొరకు సహాయం చేయుమని దేవుని యొక్క సహాయమును కోరండి.

మీ ఇంట్లో ఎవరైనా రక్షణ పొందకుండా వుంటే వారియొక్క రక్షణ కొరకు ప్రార్థన చేయండి, మీ యొక్క స్నేహితులు, బంధువులు, మీ ఇరుగుపొరుగువారందరు రక్షణ పొందుకొనేటట్లుగా ప్రార్థన చేయండి, మీ యొక్క కుటుంబం కొరకు ప్రత్యేకంగా ప్రార్థన చేయండి, మీరు చేసే ప్రార్థనలద్వారాగా యేసుక్రీస్తు గొప్ప అద్భుతకార్యములు చేయుననుటలో ఏ సందేహం లేదు, రాత్రివేళలో ప్రార్థన చేయుచున్నప్పుడు మీ హృదయమును పరిశీలన చేసుకొని దేవునికి సమర్పించుకొనుచు ప్రార్థన చేయవలెను, ఆరోజున ఏదైనా తప్పిదములు, పాపములు చేసియుంటే పరిశుద్ధాత్ముడు మీకవి కనుపరస్తే వాటినిగూర్చి క్షమాపణ కోరండి.

**"మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల, ఆయన నమ్మదగినవాడును నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతినుండి మనలను పవిత్రులనుగా చేయును." (1 యోహాను 1:9)**

ఇంతకుముందైతే మీరెన్నో పాపములు చేసియుండియుండవచ్చును, అది మీకేంతగా బాధింపేర్పడకపోవచ్చునేమో..! ఎందుకనగా మీరు పాపములోనే జీవించారు కనుక, ఇప్పుడైతే ఏదైనా చిన్నపాపము చేసియున్నట్లైతే అది మీ యొక్క శాంతిని పాడు చేయును, చిన్నదైనా కోపం, అబద్ధం, మీ మనస్సాక్షిని మిమ్మును కలవరపరచును, అయ్యో నేను ఈ తప్పు చేసితినని ఎంతో వేదనకు గురిచేయును, ఎందుకనగా వెంటనే పరిశుద్ధాత్ముడు మీ యొక్క పాపమును బయల్పరచును కనుక..!

వెంటనే ఆ స్థలములోనే మీరు దేవునికి ప్రార్థన చేయండి, "ప్రభువా ఈ సందర్భంలో ఈ పాపము చేసితిని, ఈ విషయమై నన్ను క్షమించుము" అని వేడుకొనండి, వెంటనే యేసు మిమ్ముల్ని క్షమించును, మరల ఆ పాపము చేయకుండా వుండేటట్లుగా దేవుని యొక్క బలమే మిమ్మును బలపరచునట్లుగా దేవునియొక్క సహాయం కొరకు ప్రార్థన చేయండి, ఒక్కరోజునే సంపూర్ణమైన పరిశుద్ధత ఏర్పడదు సుమా, మీరు దేవుని వాక్యమునెక్కువగా చదివి ఎక్కువగా ప్రార్థన చేసి, ప్రభువులో మీరు వర్ధిల్లినప్పుడే, అప్పుడే మీరు పరిశుద్ధతలో కూడా వర్ధిల్లగల్గుతారు.

# పరిశుద్ధాత్మను పొందుకోండి!



మీరు రక్షణానుభవం పొందుకొన్నది పరిశుద్ధాత్మ ద్వారానే అనే విషయం  మీకు తెలియునా..! మీరుదేవుని సేవకుడ్ని సంధించినప్పుడు, పరిశుద్ధాత్ముడే మీ తరపున ఆయనయొద్ద మాట్లాడుతాడు,  మీ యొక్క పాపములన్నియు తెలియపరచుతాడు,  ఆయనే మీకు మారుమనస్సునిచ్చాడు,

**"మీరును సత్యవాక్యమును, అనగా మీ రక్షణ సువార్తను విని, క్రీస్తునందు విశ్వాసముంచి, వాగ్దానము చేయబడిన ఆత్మచేత ముద్రింపబడితిరి." (ఎఫెసీ 1:13)**

మీరు రక్షణ పొందినప్పుడు  పరిశుద్ధాత్మ యొక్క ముద్ర పొందుకొనియున్నారు.

ఈ అనుభవంతో సరిపెట్టుకోకూకూడదు, పరిశుద్ధాత్మతో పొంగిపొరలే అనుభవంలోకి మీరు చేరుకోవలసియున్నది.

**"నేను తండ్రిని వేడుకొందును, మీయొద్ద ఎల్లప్పుడు నుండుటకై ఆయన వేరొక ఆదరణకర్తను, అనగా సత్యస్వరూపియగు ఆత్మను మీకనుగ్రహించును. లోకము ఆయనను చూడదు, ఆయనను ఎరుగదు గనుక ఆయనను పొంద నేరదు; మీరు ఆయనను ఎరుగుదురు. ఆయన మీతో కూడ నివసించును, మీలో ఉండును." (యోహాను 14:16,17)**

లో యేసు తెలియచేయుచున్నదిదే. ఈ పరిశుద్ధాత్మానుభవమును పొందుకొన్నప్పుడు మాత్రమే విజయవంతమైన క్రైస్తవ జీవితమును జీవించుటకు వీలగును.

పరిశుద్ధాత్ముడొక్కడే పాపములను జయించుటకైనా సమస్యలెదుర్కొనుటకైన, అపవాదినెదుర్కొనుటకు ధైర్యమునను గ్రహించును.

1972 సం॥లో ప్రభువు నన్ను రక్షించాడు, ఐతే పరిశుద్ధమైన జీవితం చేయుటకు నేను తడబడ్డాననియే చెప్పవలెను, 1974 సం॥లో ప్రభువు నన్ను పరిశుద్ధాత్మాభిషేకంతో నింపాడు. అప్పట్నుండియే నేను విజయవంతమైన జీవితంను చేయగల్గాను.

మీరుకూడా పరిశుద్ధాత్మాభిషేకమును కోరుకోండి, అందుకొరకు ఎక్కువగా ప్రార్థన చేయండి, అప్పుడు తప్పకుండా యేసు ఈ పరిశుద్ధాత్మాభిషేకమునను గ్రహంహించును.

**“అయినను పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చునప్పుడు మీరు శక్తినొందెదరు గనుక మీరు యెరూషలేములోను, యూదయ సమరయ దేశముల యందంతటను భూదిగంతముల వరకును నాకు సాక్షులైయుందురని వారితో చెప్పెను...” (అపొ. కార్య 1:8)** ఇది యేసు పలికిన మాటయే.

# దేవుని పిల్లల ఐక్యత పెంచుకొనుడి!



క్రైస్తవజీవితంలో ముఖ్యమైన అంశమేదంటే దేవుని పిల్లల్తో సహవాసమేర్పరచుకొనుటే, దేవుని పిల్లల్తో కలిసి ఆరాధన చేయవలెను, మీరు ఏ చర్చికి పోకుండావుంటే దేవునికిష్టమైన సంఘంలో సభ్యులుగా చేరవలెను, దేవునిపిల్లల్తో ఐక్యత పెంచుకొనుచు ఆదివారము ఆరాధనలో పాల్గొనండి, చర్చి ఆరాధనలో పాల్గొనుటకు మరువొద్దు.

ఆదివారమున క్రమం తప్పకుండా ఆరాధనలో పాల్గొనుచు, ప్రభువునెక్కువగా ఆరాధించండి, ఆరాధనలో పాల్గొని సత్యవాక్యమునెక్కువగా వినుచు అర్థం చేసుకొంటేనే మీరు దేవునిలో పెరుగగలరు, వృద్ధి పొందగలరు, దేవుని వాక్యం ప్రకటన చేయబడుచున్న స్థలమునకు పొండి, దేవునివాక్యమునెక్కువగా వినండి, దేవునిపిల్లలు ఐక్యతగా ప్రార్థన చేస్తే మీరు కూడా ఐక్యంకండి.

ఏ సంఘంనకు చెందినవారైతేనేమి అన్ని సంఘాలవారిని ప్రేమించండి, ఎవ్వరిని తక్కువగా ఎంచవద్దు, దేవుని సేవకుందరిని ప్రేమించండి.

# యేసుక్రీస్తు కొరకు ఏద్దైనా చేయండి!

మిమ్మును పాపములోనుండి శాపములోనుండి తప్పించిన మీరు రక్షణభ్యాగమిచ్చిన యేసుక్రీస్తుకు ఏదైనా చెయ్యండి, ఆయన మిమ్మును రక్షించి మీకునుగ్రహించిన పాపక్షమాపణ సంతోషాన్ని ఇతరులకు తెలియచేయండి, మీకు వీలైనప్పుడంతా యేసుక్రీస్తు చేసిన గొప్ప కార్యములను గూర్చి సాక్ష్యములు చెప్పి వారిని బలపరచండి, మీ కుటుంబసభ్యులకు , మీ స్నేహితులకు బంధువులకు యేసుక్రీస్తు చేసిన కార్యములను తెలియచేయండి.

వీలుదొరికినప్పుడెల్ల దేవుని సేవకులతో కలిసి మీకు వీలైన సేవ కార్యక్రమములను చేయండి, మీ యొక్క కానుకల ద్వారాగా యేసు యొక్క సేవను ఆదుకొనవచ్చును, ఎదొక విషయంలో యేసుక్రీస్తుకు ఏదైనా చేయుచు వుండవచ్చును. ప్రభువు తప్పకుండా మిమ్మును ఆశీర్వదించును, మిమ్మును హెచ్చించును.

# యేసుక్రీస్తులో నిలిచియుండండి!

**“అంతమువరకు సహించినవాడెవడో వాడే రక్షింపబడును.” (మత్తయి 24:13)** అని యేసుక్రీస్తు చెప్పియున్నాడు, రక్షణ పొందిన తర్వాత మీరు యేసులో సదాకాలము నిలిచియుండవలెను, క్రైస్తవ జీవితమంటే మెత్తటి పరుపుపైన విలాసంతో నిండినదని కాదు, రాళ్ళు,ముళ్ళతో నిండిన మార్గమే అది, క్రైస్తవ జీవితమంటే సంతోషం, సమాధానం ఆశీర్వాదంతో నిండిన జీవితమే, ఐతే మరొక ప్రక్కలో శ్రమలమయం కూడా..!

ఈ శ్రమలను చూచి భయపడిపోవద్దు, కష్టములొచ్చినప్పుడు నిరుత్సాహపడొద్దు, మిమ్ములను రక్షించిన యేసుక్రీస్తు మీతో వుంటాడు, మిమ్మునాదుకొంటాడు.

మీ కుటుంబంలో కష్టములు శ్రమలేర్పడవచ్చునేమో,,..!యేసుక్రీస్తును స్వీకరించిన కారణంతో మీరున్నచోట మీరుద్యోగం చేసేచోట్లలో శ్రమలేర్పడవచ్చునేమో..! మీరు నిరుత్సాహపడొద్దు.

**"నాయందు మీకు సమాధానము కలుగునట్లు ఈ మాటలు మీతో చెప్పుచున్నాను. లోకములో మీకు శ్రమ కలుగును; అయినను ధైర్యము తెచ్చుకొనుడి, నేను లోకమును జయించి యున్నాననెను." (యోహాను 16:33)** అని యేసు చెప్పిన పలుకులను గుర్తు చేసుకొనుట మంచిది, **"శిష్యుల మనస్సులను దృఢపరచి విశ్వాసమందు నిలుకడగా ఉండవలెననియు, అనేక శ్రమలను అనుభవించి మనము దేవుని రాజ్యములో ప్రవేశింపవలెననియు వారిని హెచ్చరించిరి." (అపొ.కార్య 14:22)** దేవునివాక్యము పదేపదే మనకిది తెలియచేయుచున్నది,

కనుక శ్రమలను చూచి ముందుకేసిన అడుగులను వెనుకకు తీయొద్దు, ఆయనలోనే స్థిరంగా నిలిచియుండండి, ఆయనలో నిలిచియుండేవారే మోక్షభాగ్యమును పొందుకోగల్గుతారు.

ఎంతటి శ్రమలొచ్చినా యేసు మీకు సహాయం చేయుననే విషయమును గుర్తుంచుకొనుము, మిమ్మును శ్రమపరచిన వారియెదుటనే మమ్మలను హెచ్చించును, మీకు విజయమిచ్చును, మీరు సిగ్గుపడుటకు అనుమతించడు.

**"నేను మీకు ఏ యే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి. ఇదిగో నేను యుగసమాప్తి వరకు సదాకాలము మీతో కూడ ఉన్నానని వారితో చెప్పెను." (మత్తయి 28:20)** అని యేసు వాగ్ధానం చేసియున్నాడు, ఆయన అంతముదాకా మీతోనే వుంటాడు, మిమ్మునాశీర్వదించి మిమ్మును కాపాడి మిమ్మును నడిపించును.

# యేసుక్రీస్తు మరల వచ్చును!



యేసుక్రీస్తు మరల వచ్చును, మనకొరకు సిలువవేయబడి కొట్టబడి మరణించి మరల తిరిగి లేచిన యేసుక్రీస్తు తప్పకుండా తిరిగివచ్చును, ఆయన రాజాధిరాజుగా ఈ లోకమునకు రానైయున్నాడు,.. అప్పుడే ఈ లోకం అంతమగును.

ఇప్పుడు యేసు పరలోకంలో తన పిల్లలందరి కొరకు ఒక స్థలమునాయత్తపరచుచున్నాడు, **"నేను వెళ్లి మీకు స్థలము సిద్ధపరచినయెడల నేనుండు స్థలములో మీరును ఉండులాగున మరల వచ్చి నాయొద్ద నుండుటకు మిమ్మును తీసికొని పోవుదును." (యోహాను 14:3)** అని యేసే వాగ్దానమిచ్చియున్నాడు.

ఈ లోకం మనకు శాశ్వతమైనది కాదు, కొంచెంకాలమే ఈ లోకంలో శ్రమలుంటాయి.

ఐతే పరలోకంలో నిత్యకాలం యేసుతో సంతోషిస్తాం, అచ్చట మరణం లేదు, వ్యాధుల్లేవు, కన్నీరు లేదు, వేదన లేదు.

అచ్చటకు మనల్ని తీసుకొనిపోవుటకే యేసుక్రీస్తు రాబోవుచున్నాడు, ఆయన యొక్క రాకడలో మనం సంతోషంగా చేరాలంటే యేసులో నిలిచియుండాలి, యేసుక్రీస్తును ప్రభువుగా

స్వీకరించినవారే పాపక్షమాణ పొందుకొన్నవారే, ఆయన కొరకు పరిశుద్ధ జీవితమును జీవించేవారే సంతోషంగా పరలోక రాజ్యమునకు వెళ్ళుటకు వీలగును.

**"అయితే మీరు పరిశుద్ధుని వలన అభిషేకము పొందినవారు గనుక సమస్తమును ఎరుగుదురు." (1 యోహాను 2:20)**

**"సమాధానకర్తయగు దేవుడే మిమ్మును సంపూర్ణముగా పరిశుద్ధపరచును గాక. మీ ఆత్మయు, జీవమును శరీరమును మన ప్రభువైన యేసుక్రీస్తు రాకడయందు నిందారహితముగాను, సంపూర్ణముగాను ఉండునట్లు కాపాడబడును గాక. మిమ్మును పిలుచువాడు నమ్మకమైనవాడు గనుక ఆలాగు చేయును." (1 థెస్సలోనిక 5:23,24)**

దేవుని కృప మీకు తోడైయుండను గాక!

# సహో. మోహన్ సి లాజరస్ గారి యొక్క
# ప్రత్యేక లైవ్ టివి కార్యక్రమాలు!

సత్యంటివిలో యేసు విడిపించుచున్నాడు
సోషల్ నెట్‌వర్క్ ద్వారాగా
యుట్యూబ్ మరియు, ఫేస్‌బుక్ మరియు
కంఫర్టర్ టివిలో




## ప్రార్థన చేద్దాం రండి!

ప్రతి శనివారం, ఆదివారం
సాయంత్రం 7:00 గం నుండి 9:30 గం.వరకు.




## తెరువబడిన దేవుని వాకిలి ప్రార్థన!

(చివరి శనివారం)

YouTube youtube.com/jesusredeemstelugu

Jesusredeemsministries www.comfortertv.com Mohanclazarus




## Walk with Jesus

**యేసుతో నడుచుట** ప్రతిరోజు ఉదయం 6 గం॥లకు
యేసుతో నడచుట అనే మా అనుదిన కార్యక్రమాలను కంఫర్టర్ టివి, యుట్యూబ్, ఫేస్‌బుక్, ఇన్‌స్టా ద్వారాగా చూడవచ్చును.

## రచయితను గూర్చి...



భక్తిగల హిందు కుటుంబంలో పుట్టి ఎంతో నిష్టతో పెరిగిపెద్దవాడయ్యాడు, కాని 14 ఏళ్ళ వయస్సులో గుండె వాపువలన ఎడమకాలు పూర్తిగా చచ్చుబడిపోయింది, డాక్టర్లద్వారాగా ఇతడికేవిధమైన చికిత్స సఫలం కాలేదు., ఎంతో అద్భుంతగా ఒకరోజు రాత్రివేళలో యేసు అతడికి అద్భుతమైన స్వస్థతిచ్చాడు.

తర్వాత ఆయనకు రక్షణానుభవమిచ్చి పరిశుద్ధాత్మానుభవమిచ్చి, సేవ కొరకు ప్రతిష్టించి, నేడెంతో శక్తివంతంగా దేవుని ద్వారాగా ఉపయోగింపబడుచున్నాడు, యేసు విడిపించుచున్నాడు సేవలోని అనేక విభాగముల ద్వారాగా ఈ ప్రపంచంలోని అనేక భాగములలో వేలాదిమంది ప్రజల యొక్క ఆత్మలో శరీరములో ఆశీర్వాదములనుగ్రహించుచున్నాడు.

ఈ సేవ ద్వారాగా యేసు విడిపించుచున్నాడు అనే మాసపత్రికను కూడా విడుదల చేయుచున్నాము, ఈ పత్రిక మీక్కావాలంటే మాకు తెలియచేయండి, అది మీకు ఉచితంగానే పంపించెదము.

**For Counselling and Prayer:**

Jesus Redeems MINISTRIES

JESUS REDEEMS MINISTRIES

Nalumavadi - 628211, Thoothukudi Dist., Tamilnadu, India.
**Phone:** +91 4639 - 35 33 33, **Whatsapp:** +91 8111071000
**For 24 hrs Prayer Support: +91 4639 - 35 35 35**
Email: goodnews@jesusredeems.org